# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 180 బుధవారం 11- 03 - 2026 పేజీలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జ్‌లు
- నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


## వంటగ్యాస్ వినియోగదారులకు ఊరట..




**న్యూఢిల్లీ, మార్చి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశంలోని సామాన్యులకు మరియు వాణిజ్య అవసరాలకు ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ఉత్పత్తిపై కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో, దేశీయ వంటగ్యాస్ ఉత్పత్తిని మరో 10 శాతం మేర పెంచాలని చమురు సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను మెరుగుపరచడం ద్వారా మార్కెట్‌లో గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు.

ఈ నిర్ణయాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా రంగంలోకి దించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం , మరియు హిందుస్థాన్ పెట్రోలియం సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. కమర్షియల్ ఎల్పీజీ వాస్తవ అవసరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, కంపెనీలు తమ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా ఈ కమిటీ పర్యవేక్షించనుంది.

ప్రస్తుతం దేశంలోని రిఫైనరీలు అన్నీ యుద్ధానికి ముందు ఉన్న రీతిలోనే పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని కేంద్రం వెల్లడించింది. అంతర్జాతీయంగా పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, దేశీయ అవసరాలకు ఇబ్బంది కలగకుండా చమురు సంస్థలు తమ కార్యకలాపాలను వేగవంతం చేశాయి. పెరిగిన ఈ ఉత్పత్తి సామర్థ్యం ద్వారా రానున్న రోజుల్లో గ్యాస్ సిలిండర్ల లభ్యత మరింత సులభతరం కానుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, గ్యాస్ పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై కేంద్రం కఠిన హెచ్చరికలు జారీ చేసింది. వంటగ్యాస్‌ను అక్రమంగా నిల్వ చేసినా లేదా బ్లాక్ మార్కెట్‌కు తరలించినా కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం స్పష్టం చేసింది. వినియోగదారులకు సక్రమంగా గ్యాస్ చేరవేయడంలో ఏవైనా లోపాలు జరిగితే సంబంధిత సంస్థలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, పారదర్శకమైన సరఫరా వ్యవస్థే తమ ప్రాధాన్యతని కేంద్ర ప్రభుత్వం ఉద్ఘాటించింది.

## ఎండ తీవ్రతపై సమీక్ష.



**అమరావతి, మార్చి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో ఎండ తీవ్రత, వడగాల్పుల పరిస్థితులపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఈరోజు(మంగళవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఎస్‌డీఎంఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్లు, లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026'ను హోంమంత్రి ఆవిష్కరించారు. అధికారులందరూ ఈ ప్లాన్‌ను అనుసరించి ముందుకు సాగాలని ఆదేశించారు. సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగి వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశం ఉందని మంత్రి అనిత హెచ్చరించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని.. వడదెబ్బ కారణంగా ఎలాంటి

2 లో

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన 59 వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం



**అమరావతి, మార్చి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సచివాలయంలో 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ముగిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్‌ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఈపీసీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయడంపై సమీక్ష జరిగింది. అలాగే రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై కూడా వివరంగా చర్చించారు. వివిధ సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏపీడీసీఎల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఇదే సచివాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో గనుల శాఖపై సమీక్ష సమావేశం ప్రారంభమైంది. ఈ సమీక్షకు మంత్రి కొల్లు రవీంద్ర, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పెట్టుబడులు పెట్టండి..
## బాధ్యత మాది.



**ముంబై/అమరావతి, మార్చి 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ముంబైలో ఏపీ పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్ పర్యటన కొనసాగుతోంది. 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఐఏఏపీఐ) ఎక్స్‌పోలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏపీలో అమ్యూజ్ మెంట్, థీమ్ పార్క్‌లు, వాటర్ పార్క్‌లు, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, 2024-29 నూతన పర్యాటక పాలసీ ద్వారా ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్క్‌లు, వాటర్ ఫ్రంట్ అట్రాక్షన్స్, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఏపీలో వినోద రంగాన్ని అభివృద్ధి చేయడానికి అనువైన వాతావరణం ఉందన్నారు. విమానాశ్రయాల విస్తరణ, మెరుగైన రవాణా సౌకర్యాలు, పెరుగుతున్న పట్టణీకరణ వంటివి రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా మార్చాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దార్శనికతతో 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'ను రూపొందించామని మంత్రి దుర్గేశ్ చెప్పారు. హోటళ్లు, థీమ్ పార్క్‌లు, రిసార్టుల కోసం భూమి కేటాయింపు ప్రక్రియను సరళతరం చేస్తూ.. దేశంలోనే మొదటిసారిగా ఈ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన ప్రకటించారు. రూ.50 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే వారికి ఎస్ఐపీబీ ద్వారా భూమి కేటాయింపు లు జరుగుతాయని మంత్రి దుర్గేశ్ తెలిపారు. గత

2 లో

## రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు:



**అమరావతి, మార్చి 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం నేపథ్యంలో గ్యాస్ నిల్వలు, వాటి సరఫరాపై ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, ప్రజలెవరూ దీనిపై అనవసరమైన ఆందోళనకి గురి కావాల్సిన అవసరం లేదని మంత్రి వెల్లడించారు.గృహ అవసరాలకు, వాణిజ్య అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయి. కీలకమైన ఈ సమయంలో ఎల్పీజీ గ్యాస్ అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా అధికారులు జిల్లాలవారీగా చర్యలు తీసుకోవాలి. ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లు దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాము. అవసరం అయితే వాణిజ్య అవసరాలకు అందించే ఎల్పీజీ గ్యాస్‌ను ప్రాధాన్యతల ప్రకారం అందించే ఏర్పాటు చేస్తాము' అని మంత్రి వెల్లడించారు. 'రోజువారీ

2 లో

## జగన్‌పై మంత్రి పార్థసారథి తీవ్ర విమర్శలు



**అమరావతి, మార్చి 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఖజానాను జగన్ దివాలా తీయించారని.. జగన్ చేసిన అప్పులు రూ.9.70 లక్షల కోట్లకు చేరాయని కాగ్(జూ+) నివేదికే తేల్చిందని చెప్పారు. ఈ అప్పుల వల్ల ప్రభుత్వానికి ఏటా రూ.71,800 కోట్ల భారం పడుతోందని వివరించారు. జగన్ నిర్వాకంతో బ్యాంక్‌లు అప్పులు ఇవ్వడం మానేశాయని వ్యాఖ్యలు చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర అప్పు రూ.81 వేల కోట్లు అయితే.. రూ.87 వేల కోట్లంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. 2024 మొదటి మూడు నెలల్లో జగన్ రూ.27,025 కోట్లు అప్పు చేస్తే.. కూటమి ప్రభుత్వం 9 నెలల్లో రూ.53 వేల కోట్లు అప్పు చేసిందని స్పష్టం చేశారు. జగన్ పాలనలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. ఇప్పుడు చంద్రబాబు సారథ్యంలో పరిశ్రమలు తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు. భారతి

2 లో

## పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు..



**అమరావతి, మార్చి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగాలనుకున్న రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత వల్ల పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.మార్చి 14 జనసైనికులకు, వీర మహిళలకు, పార్టీ నాయకులకు పండగలాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక

2 లో

# ఎండ తీవ్రతపై సమీక్ష.

ప్రాణనష్టం జరగకుండా చూడాలని హోంమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పశువుల రక్షణకు సంబంధించి సూచనలు జారీ చేయాలని సూచించారు. వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం బెడ్లు, మందులు, అంబులెన్సులు సిద్ధం చేయాలని వైద్యశాఖను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు.. ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలని హోంమంత్రి తెలిపారు. నిరంతరాయంగా తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను హోంమంత్రి ఆదేశించారు. తాత్కాలిక చలువ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూడళ్లు వంటి జనసమూహ ప్రాంతాల్లో తప్పనిసరిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్జీవోలు, కమ్యూనిటీ గ్రూపుల ద్వారా మంచినీరు, మజ్జిగ వంటి పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచించారు.

## పెట్టుబడులు పెట్టండి.. బాధ్యత మాది.

ఏడాది 102 ఒప్పందాల ద్వారా రూ.18,448 కోట్ల పర్యాటక పెట్టుబడులను ఆకర్షించామని వెల్లడించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో భారీ మెగా అమ్యూజ్‌మెంట్ పార్క్‌ల పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా అద్భుత అవకాశాలను కలిగి ఉందన్నారు. విశాఖపట్నం ప్రీమియర్ కోస్టల్ టూరిజం హబ్‌గా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. తిరుపతిలో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు అనువైన ప్రాంతమని మంత్రి వివరించారు. టైర్-2, టైర్-3 నగరాల్లో చిన్న తరహా అమ్యూజ్‌మెంట్ పార్క్‌లు తక్కువ పెట్టుబడితో త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని, త్వరితగతిన రాబడిని అందిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ పర్యాటక రంగం కొత్త శకంలోకి ప్రవేశిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వ సంస్కరణలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల అనుకూల విధానాలు విజయానికి బాటలు వేస్తాయని ఇన్వెస్టర్లకు మంత్రి దుర్గేశ్ పిలుపునిచ్చారు. వినోద రంగంలో నూతన ఆవిష్కరణలు, వేలాది ఉద్యోగాల సృష్టికి రాష్ట్రం అండగా ఉంటుందన్నారు. రేపటి ఉజ్వల పర్యాటక భవిష్యత్తును నిర్మించడంలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. భారతదేశంలో అమ్యూజ్‌మెంట్ రంగం ఏటా 15 శాతం వృద్ధి సాధిస్తోందని మంత్రి తెలిపారు. 2030 నాటికి రూ.25,000 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ప్రస్తుతం దేశంలో సుమారు 300 అమ్యూజ్‌మెంట్ పార్క్‌లు, 2,500 ఇండోర్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. 'ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి, భరోసా కల్పించే బాధ్యత మాది' అని ముంబై వేదికగా ఇన్వెస్టర్లను మంత్రి కందుల దుర్గేశ్ ఆహ్వానించారు.

## రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు:

అవసరాలకు సరిపడా నిల్వల్లో ఏ మాత్రం తేడా వచ్చినా, ప్రత్యామ్నాయంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముందుకు వెళ్తాము. గ్యాస్ విషయంలో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో కృత్రిమ కొరత సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. ఎల్పీజీ గ్యాస్ సరఫరా, ఉత్పత్తి విషయంలో యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలి' అని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులకు సూచించారు.

## జగన్‌పై మంత్రి పార్థసారథి తీవ్ర విమర్శలు

సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిందని మంత్రి ఆరోపించారు. భారతి సిమెంట్ రేటును రూ.3 పెంచి ప్రజలపై రూ.165 కోట్ల భారం మోపిందని విమర్శించారు. ప్రకటనల ద్వారా సాక్షి మీడియాకు సుమారు రూ.400 కోట్ల లబ్ధి చేకూర్చారని తెలిపారు. సాక్షి, భారతి సిమెంట్స్‌కు మాత్రమే ఆదాయం వచ్చేలా జగన్ కృషి చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ప్రభుత్వ ఉద్యోగులకు రూ.20 వేల కోట్లు చెల్లించినట్లు మంత్రి తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. 20 నెలల్లో 6.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. సొంత పార్టీ సర్పంచ్‌లనే జగన్ తన హయాంలో మోసం చేశారన్నారు. అన్నం పెట్టే రైతన్నకు డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని ఆరోపించారు. కూటమి పాలనలో 24 గంటల్లోనే ధాన్యం సొమ్ములను రైతుల ఖాతాల్లో వేస్తున్నామని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

## పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు.. పవన్ ప్రకటన

ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గ శ్రీకాంత్ నియమాకం.



క్రోసూరు జిల్లా ఎస్సీ విభాగము ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా క్రోసూరు గ్రామానికి చెందిన చిలక శ్రీకాంత్(నాని) ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి నియమించటం జరిగిందన్నారు. చిలకా శ్రీకాంత్ మాట్లాడుతూ నా నియమానికి సహకరించిన పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నా మీద నమ్మకంతో నాకు పదవి ఇచ్చిన వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేవరకు కుటమీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటం చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి నా వంతుగా కృషి చేస్తానన్నారు.

## తిమ్మన్నపాలెం పంచాయతీకి కొత్త సెక్రటరీ



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** తిమ్మన్నపాలెం పంచాయతీ సెక్రటరీగా అద్దంకి శ్రీను మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) వెంకటేశ్వరరావు చేతుల మీదగా ఆయన నియామక ఆర్డర్ కాపీ అందుకున్నారు. ఇప్పటివరకు డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేసిన శ్రీను పదోన్నతిపై పంచాయతీ సెక్రటరీగా నియమితులయ్యారు. తాను పని చేసిన అదే పంచాయతీలో సెక్రటరీగా పదోన్నతి రావడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## వైసీపీ మాచర్ల నియోజకవర్గ పరిశీలకులుగా కొమ్మినేని. వెంకటేశ్వర్లు



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల పులిమెల మాణిక్యం** పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గ పరిశీలకులుగా సీనియర్ వైసీపీ నాయకులు గురజాల మండలం పులిపాడు గ్రామానికి చెందిన కొమ్మినేని.వెంకటేశ్వర్లు ను పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి నియమించారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుండి ఉత్తర్వులు అందాయి. కొమ్మినేని.వెంకటేశ్వర్లు (కెవి ) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పల్నాడు ప్రాంతంలోని గురజాల నియోజకవర్గంలో ముఖ్య నాయకునిగా పార్టీలో గుర్తింపు పొందారు.ప్రస్తుతం వైసీపీలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్ గా పనిచేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్నారు కొమ్మినేని. వెంకటేశ్వర్లు.ఈ నేపథ్యంలోనే పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి మాచర్ల నియోజకవర్గ పరిశీలకులుగా ఆయనను నియమించడం జరిగింది.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కు కొమ్మినేని.వెంకటేశ్వర్లు వెన్నుదండగా ఉంటూ పార్టీ కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమలను తెలుసుకుంటూ వారికీ పెద్దదిక్కుగా ఏదిగారు. మృధుస్వభావం స్నేహశిలి అయిన కొమ్మినేని.వెంకటేశ్వర్లు కు ఈ పదవి రావడం పట్ల పల్నాడు జిల్లాలోని గురజాల, మాచర్ల నియోజకవర్గలకు చెందిన వైసీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఏప్రిల్ 16 లోపు అందరికీ సైకిళ్లు: మంత్రి రవికుమార్




**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పమిడిపాడు, దైవాలరావూరు ఉన్నత పాఠశాలలకు చెందిన 271 మంది విద్యార్థులకు మంగళవారం ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. పమిడిపాడు ఉన్నత పాఠశాలలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసి, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. భగీరథ కెమికల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించడంతో పాటు 16 మంది చిరు వ్యాపారులకు తోపుడు బళ్లను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలోని అర్హులైన విద్యార్థులందరికీ ఏప్రిల్ 16లోపు ఉచిత సైకిళ్లు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ "తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16,300కు పైగా పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చీరాలలో డ్రెయిన్‌పై కవర్ స్లాబ్‌కు శంకుస్థాపన



**చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** చీరాల మున్సిపాలిటీ పరిధిలోని పేరాల మసీదు నుండి ఐఎల్టీడీ గేట్ వరకు డ్రెయిన్‌పై రూ.13 లక్షల వ్యయంతో నిర్మించనున్న కవర్ స్లాబ్‌కు మంగళవారం శంకుస్థాపన చేశారు. చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ యానాది రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, మామిడాల సుబ్బారావు, రాజశేఖర్, కౌన్సిలర్లు సత్యానందం, కీర్తి వెంకట్రావు, సునీల్, జంగిల్ రాముడు, వల్లపు వేణు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ యూత్ సెల్ నంద్యాల జిల్లా చైర్మన్ గా పటాన్ ఆరీఫ్ ఎంపిక



**క్రైమ్ కౌంటర్ న్యూస్ : కోవెలకుంట్ల** అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ యూత్ సెల్ నంద్యాల జిల్లా చైర్మన్ గా కోవెలకుంట్ల పట్టణానికి చెందిన పటాన్ ఆరీఫ్ ఎంపికైనట్లు ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ నేషనల్ చైర్మన్ సుప్రీంకోర్టు న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారు న్యూఢిల్లీ నుండి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం నూతనంగా నియమితులైన నంద్యాల జిల్లా యూత్ చైర్మన్ పటాన్ ఆరీఫ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా యువత మద్యపానానికి మాదకద్రవ్యాలకు డ్రగ్స్ కు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని డ్రగ్స్ నిషేధంపై యువతకు సమాచారాన్ని అందించి యువతను తప్పుదోవ పట్టకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా అవేర్నెస్ కల్పిస్తూ యువత విద్య ఉద్యోగ అభివృద్ధి చెందేలా విధులు నిర్వహిస్తామని తెలిపారు

క్రైం కౌంటర్ గుంటూరు

# బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దాం దరువూరి నాగేశ్వరావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** అచ్చంపేట మండలంలో ఏడు బూతు లకు పరిశీలకులు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దరువురి నాగేశ్వరావు, అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, క్లస్టర్ ఇంచార్జిలు బూతు కన్వీనర్లు మరియు నాయకులతో సమావేశమై, బూత్ స్థాయి నుంచి మండలంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని మంగళవారం నాయకులకు పలు సూచనలు ఇచ్చారు. మండలంలో తెలుగుదేశం పార్టీ ప్రతి సీనియర్ నాయకులు క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దరువురి నాగేశ్వరరావు ఆశీర్వాదం అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ నిలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జూనియర్ కోడెల






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** చిత్తూరు సమీపాన డా.రామలక్ష్మమ్మ వృద్ధుల కోసం నిర్మించిన శ్రీ నిలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రవాణా శాఖ మాత్యులు రాంప్రసాద్ రెడ్డి , శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, ఎమ్మెల్సీ దొరబాబు , చిత్తూరు తుడా ఛైర్మన్, మేయర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులతో కలిసి పాల్గొన్నారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, పల్నాడు జిల్లా సీనియర్ యువ నాయకులు జూనియర్ కోడెల . ఈ సందర్భంగా జూనియర్ కోడెల మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థానం అందుకున్న తర్వాత మనల్ని ఆదరించి గౌరవించిన సమాజానికి సమాధానం శ్రీ నిలయం అన్నారు. స్నేహితులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ రోజా ప్రియాకి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు జూనియర్ కోడెల.

# బాలికలకు ఉచితంగా హెచ్ పి వి టీకా కార్యక్రమం ప్రారంభం



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) వల్ల గర్భాశయ క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) వ్యాధి కలుగుతుందని ఇది హెచ్ పి వి టీకా ద్వారా పూర్తిగా నివారించగల క్యాన్సర్ అని, భవిష్యత్తులో బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు హెచ్పివి టీకా అత్యంత అవసరమని వైద్యాధికారులు డాక్టర్ మహమ్మద్ షాద్, డాక్టర్ సిరి చందన, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు పేర్కొన్నారు మంగళవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికలకు ఉచితంగా హెచ్ పి వి టీకా కార్యక్రమం ప్రారంభిస్తూ వారు పై విధంగా అన్నారు 14 ఏళ్ల వయసు గల బాలికలకు హెచ్ పి వి అనేది ఒక ప్రమాదకరమైన వైరస్ అని ఇది ప్రధానంగా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) రావడానికి కారణం అవుతుందని వైరస్ సోకక ముందే టీకా ఈ హెచ్ పి వి టీకా వేయడం వల్ల ప్రాణాపాయం తప్పుతుందని వైద్య అధికారులు షాద్, సిరి చందనాలు ఈ సందర్భంగా తెలియజేశారు. 14 సంవత్సరాలు వయసు పూర్తయి, ఇంకా 15 సంవత్సరాలు పూర్తి కానీ బాలికలు ఈ టీకా కు అర్హులు ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ టీకా అందుబాటులో ఉంటుంది. ఈ టీకాను 0.5 మి. లీ. ఇంజక్షన్ విధానం లో చేస్తారు కండరంలోకి, ఎడమ భుజము పై చేస్తారు ఈ టీకా పూర్తిగా ఉచితం హెచ్ పి వి టీకా స్వచ్ఛందం. తల్లిదండ్రుల సంరక్షకుల సమ్మతి () పత్రం తప్పనిసరి. అని వైద్యాధికారులు తెలియజేశారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ తీవ్రమైన అనారోగ్యం, గతంలో ఏదైనా ఇతర టీకాలుకు తీవ్రమైన అలర్జీ వచ్చినవారికి, గర్భిణీ బాలికలకు, ఇప్పటికే హెచ్ పివి టీకా తీసుకున్న వారికి ఈ టీకా వేయరాదు అన్నారు. బాలికలు ఖాళీ కడుపుతో ఈ టీకా ను వేయించుకొనకూడదు టీకా తర్వాత 30 నిమిషాలు టీకా కేంద్రంలో ఉండాలి టీకా వేసిన తర్వాత టీకా వేసినట్లుగా సర్టిఫికెట్ కూడా ఇస్తారు టీకా తర్వాత ఎడమ చేతి చూపుడు వేలు పై గుర్తు కూడా వేస్తారు. ఇది ఒక్క డోసు మాత్రమే ఇస్తారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకా వల్ల బాలికలకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని భవిష్యత్తులో ముఖ ద్వారా క్యాన్సర్ సర్వికల్ క్యాన్సర్ ప్రివెన్షన్ వచ్చే ప్రమాదాన్ని ఈ టీకా భారీగా తగ్గిస్తుందని , ప్రభుత్వ లక్ష్యం ప్రకారం, ప్రతి బాలికకు ఈ రక్షణ కవచాన్ని అందించటం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని మెరుగు పరచవచ్చు అని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే కి ఘన నివాళి అర్పించిన దరువూరి నాగేశ్వరరావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** అచ్చంపేట మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ అతిథి గృహంలో నరసరావుపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు దరువురి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలతో నాయకుల నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుబడిన మహిళా చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపటానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారుని శ్రీమతి సావిత్రిబాయి పూలే అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నేటి స్ఫూర్తి మంత్లీ మ్యాగజైన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణ్






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జెకెసి కాలేజీ రోడ్ లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారంతాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా దొండపాడు గ్రామానికి చెందిన అమరావతి దళిత జేఏసీ నాయకుడు తిప్పేగుడిసె రవి ఆధ్వర్యంలో కొనసాగనున్న నేటి స్ఫూర్తి మంత్లీ మాగజైన్ ఆవిష్కరించారు ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో మ్యాగజైన్ ఎడిటర్ తదితరులు పాల్గొన్నారు .

# మాచర్ల మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఆర్డిఓ మురళీకృష్ణ.



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా గురజాల ఆర్డిఓ మురళి కృష్ణను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.మార్చి 18వ తేదీ నుంచి ప్రస్తుత పాలకవర్గం తప్పుకోనుంది.పాలనాపరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం స్పెషల్ అధికారులను నియమించింది. నూతన పాలకవర్గం ఏర్పడే వరకు ప్రత్యేక అధికారుల పాలనలో పురపాలక సంఘం నడవనుంది.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కనిపించిన పోలీసులు.!!



**పెద్దవడుగూరు, మార్చి 10 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండలంలోని చిట్టూరు, దిమ్మగుడిలో పెద్దవడుగూరు పోలీసులు మంగళవారం పర్యటించి గ్రామసభ నిర్వహించి ప్రజలకు సైబర్ నేరాలు, డైల్ 100 దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా భూమి సమస్యలు గట్టు సమస్యలు ఏవైనా ఉంటే చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలి గాని ఎవరైనా గొడవలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. మట్కా, పేకాట ఇతర సాంఘిక కార్యకలాపాలపై పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని చెప్పడం జరిగింది.

# మగవారు వంటల్లో ప్రావీణ్యం సంపాదించాలి: పిడి నాగమణి



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా "కుకింగ్ కాంపిటేషన్ ఫర్ మెన్" నిర్వహించారు. ఈ పోటీల్లో పలువురు పురుషులు పాల్గొని వివిధ రకాల వంటకాలను తయారు చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి, సీడీపీవో ఎలిజిబెత్ ఎస్తేరు రాణి హాజరై పాల్గొన్న వారు తయారుచేసిన వంటకాలను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కుటుంబంలో మహిళలపై మాత్రమే వంట బాధ్యతలు ఉండకూడదని, మగవారు కూడా వంట చేయడం నేర్చుకోవడం అవసరమన్నారు. వంట చేయడం మహిళలకు ఎంత ముఖ్యమో పురుషులకు కూడా అంతే అవసరమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా కుటుంబంలో పరస్పర సహకారం పెరుగుతుందని, మహిళలకు గౌరవం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్న వారికి నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

# గుంటూరు నగరపాలక సంస్థలో ఏసీబీ దాడులు




**క్రైమ్ కౌంటర్ న్యూస్... గుంటూరు జిల్లా....** గుంటూరు నగరపాలక సంస్థలో అవినీతి ఫిర్యాదులపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. డీజీపీ ఆదేశాల మేరకు నేడు, రేపు కూడా సోదాలు కొనసాగుతాయని, టౌన్ ప్లానింగ్ విభాగంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అధికారులు తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బందిని విచారిస్తున్నారు. అవినీతికి పాల్పడిన వారిని విడిచిపెట్టేది లేదని ఏసీబీ బృందం స్పష్టం చేసింది. ఈ దాడులు నగరపాలక.. సంస్థలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

# అన్ని రంగాలలో రాణిస్తున్న మహిళలు.

## రవాణా శాఖ అధికారి శివనాగేశ్వర రావు



**క్రైమ్ కౌంటర్ :** నరసరావుపేట – జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా రవాణా శాఖలో ఏవో గా పనిచేస్తున్న శ్యామలత మరియు రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ కొరకు సామాజిక సేవ చేస్తూ పల్నాడు జిల్లా రహదారి భద్రత కమిటీలో సభ్యులుగా కొనసాగుతున్న ఆర్ కనకదుర్గ పద్మజను నరసరావుపేట రవాణాశాఖాధికారి శివ నాగేశ్వరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివ నాగేశ్వరావు మాట్లాడుతూ వివిధ రంగాల్లో ఇరువురు మహిళలు చేస్తున్న సేవలను గుర్తించి వారికి సముచితమైన గౌరవం ఇవ్వాలని అనేక రంగాలలో వీరు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా పల్నాడు జిల్లా రహదారి భద్రత కమిటీ లో సభ్యునిగా కొనసాగుతున్న ఆర్. కనకదుర్గ పద్మజ మరియు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా పనిచేస్తున్న శ్యామలత ఇరువురుని సన్మానించడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సూపరిండెంట్ సురేష్, కార్యాలయం సిబ్బంది రాజీవ్,విజయ్, లీలామోహన్ పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపండి ఐజి త్రిపాఠి





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు ఉమ్మడి గుంటూరు జిల్లా :** చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపాలని మంగళవారం అన్నారు గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ ఐపీఎస్ . వార్షిక తనిఖీ లలో భాగంగా చిలకలూరిపేట పట్టణం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ ఐపీఎస్ , పాల్గొన్న పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ . గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నిర్మూలించుటకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం మరియు సరఫరా కేసుల్లో ఉన్న పాత, కొత్త నేరస్తులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను పసిగట్టి వారి కార్యకలాపాలను కట్టడి చేసి గంజాయిని సమూలంగా నిర్మూలించి గంజాయి రహిత జిల్లాగా పల్నాడు జిల్లాను తీర్చిదిద్దాలని, గంజాయి వినియోగం వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలను ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించాలని ఆదేశించారు.

రౌడీ షీటర్ల ఆగడాలను అరికట్టే విధంగా వారి వివరాలను బట్టి వారికి జియో ట్యాగింగ్ చేసి, ఎప్పటికపుడు వారి కదలికలను పసిగడుతూ వారు ఎటువంటి నేరాలలో పాల్గొనకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఎవరైనా తరచుగా నేరాలలో పాల్గొన్న, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించినా వారిపై పీడీ యాక్ట్ అమలు చేసి, కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక దృష్టి సారించి సామాజిక మాధ్యమాల్లో అసత్యమైన, అసభ్యకరమైన, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలపై చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇతర ప్రాపర్టీ నేరాలు, హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలు, దోపిడీలు వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి, వాటిని నియంత్రించడానికి ప్రణాళికలను రూపొందించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజ్ ఐజిపి సర్వ శ్రేష్ట త్రిపాఠి, ఐపీఎస్ తో పాటు పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపీఎస్ , నరసరావుపేట ఇన్చార్జి డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు , చిలకలూరిపేట పట్టణ సిఐ రమేష్ , ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మార్వో డానియల్ ఎస్సై రాజశేఖర్







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో మంగళవారం పాల్గొన్నారు అమరావతి ఎమ్మార్వో డానియేలు ఎస్సై రాజశేఖర్. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అమరావతి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా దినోత్సవ వారోత్సవాలను గుడ్ షెఫర్డ్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ అధ్యక్షత గుడ్ షెఫర్డ్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ అంటో వహించి మాట్లాడుతూ బంధం కోసం బాధ్యత కోసం అందరికీ ఆత్మీయత పంచి తన వారి కోసం అహర్నిశలు కృషించి వారి భవిష్యత్తు కోసం ఇంటిని నందనవనం చేసే ప్రతి స్త్రీ మూర్తికి అభివందనం చేస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు అని ఎమ్మార్వో డానియల్ అన్నారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు ఉంటారని స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయం అని అమరావతి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి అయిన బాలికలకు సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడికొండ ఎంపీటీసీ నూతక్కి పరిమళ, సిస్టర్ పావని, సిస్టర్ డియానా, సంస్థ సిబ్బంది , రాజేశ్వరి విమల మరియమ్మ బ్యుల, లక్ష్మణ్ అమరావతి క్రోసూరు పెదకూరపాడు మండలాల నుంచి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం భోజనంపై పోలీసులకు విద్యార్థులు ఫిర్యాదు

**మైలవరం, మార్చి10:** నేటి బాలలే రేపటి పౌరులు. అలాంటి బాలలకు పాఠశాలలో వంట ఏజెన్సీ సంస్థ నాసిరకం భోజనం వడ్డించింది. దీంతో ఆగ్రహించిన బాలలు.. ఆ భోజనాన్ని డస్ట్ బిన్‌లో పడేశారు. అనంతరం వంట ఏజెన్సీ నిర్వాహకులపై పోలీసులకు బాలలు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని దేవుని చెరువులో మంగళవారం చోటు చేసుకుంది. విచారణలో భాగంగా వంట ఏజెన్సీ వండిన ఆహారాన్ని పోలీసులు పరిశీలించారు. ఇదే అంశంపై విద్య శాఖ అధికారులకు సైతం ఫిర్యాదు అందడంతో.. వారు సైతం రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. మరో వైపు పాఠశాలలో విద్యార్థులకు వడ్డించిన భోజనానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో వంట ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు స్థానికులు, నెటిజన్లు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై జిల్లా ఉ



న్నతాధికారులు ఆరా తీస్తున్నారు.

# విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు..



**విజయవాడ, మార్చి 10:** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) లోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్రమ నిర్మాణాలకు సంబంధించిన పలు రికార్డులను అధికారులు పరిశీలించారు. ఈ తనిఖీల సందర్భంగా ఏసీబీ డీఎస్పీ సుబ్బారావు విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయాల్లో ఈ రోజు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ డీజీ అతుల్ సింగ్, ఏసీబీ డైరెక్టర్ జయలక్ష్మి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. విజయవాడ సిటీ టౌన్ ప్లానింగ్ విభాగంలో తాము ఆకస్మిక తనిఖీ చేశామని చెప్పారు. టౌన్ ప్లానింగ్‌లోని వివిధ విభాగాల్లో అవినీతి చోటు చేసుకుంటున్నాయని ఫిర్యాదులు వివిధ వేదికల ద్వారా ఏసీబీ దృష్టికి వచ్చిందన్నారు. అంటే.. ప్రజల నుంచి, సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు, కథనాలు వచ్చాయని వివరించారు. ఈ నేపథ్యంలో ఈ ఫిర్యాదులపై టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు సరైన చర్యలు తీసుకున్నారా? లేదా అన్నది పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ రోజు అంటే.. మంగళవారం ఉదయం నుంచి ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఫైల్స్ అన్ని డౌన్‌లోడ్ చేసుకుని పరిశీలిస్తున్నామన్నారు. ఏవైనా రూల్స్ డీవియేషన్స్ ఉన్నాయా? అనే విషయాన్ని సైతం ఈ సందర్భంగా పరిశీలిస్తున్నామన్నారు. అన్నింటిని పరిశీలించి.. నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని పేర్కొన్నారు. అక్రమాలు బయటపడితే.. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ సుబ్బారావు హెచ్చరించారు.

క్రైమ్ కౌంటర్ ప్రకాశం

బుధవారం 11 మార్చి 2026

# మార్కాపురం: స్కానింగ్ సెంటర్లలో ఫీజు వివరాలు ఎక్కడ..



క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా... మార్కాపురం జిల్లా కేంద్రంలో స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. నిర్ణీత ఫీజు వసూలు చేయాల్సి ఉండగా.. ఆ సమయానికి ఎంత చెప్తే అంత ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలోచాజదీ అధికారులు దాడులు నిర్వహించి, ప్రతి స్కానింగ్ సెంటర్ వద్ద ఫీజుల వివరాలను ప్రదర్శించాలన్నారు. కానీ ఎవరు పాటించడంలేదని.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.....

# మార్కాపురం జిల్లా DMHO డాక్టర్ వాణిశ్రీ ఆకస్మిక తనీకి....





క్రైమ్ కౌంటర్ న్యూస్.... బేస్తవారిపేట మండలం లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ వాణిశ్రీ తనకి చేశారూ. హాస్పిటల్ లో ఉండే వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా సూచించారు. హాస్పిటల్లో ఉండే రికార్డులు తనకి చేశారు. అనంతరం గ్రామంలో ఉండి వైద్య సేవలు అందించే వారికి హెచ్.పీ.వీ వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారు.అలాగే 11 వ తేదీ నుంచి ప్రారంభమై హెచ్ పి వి వ్యాక్సిన్ 14 నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు వేయవలసిందిగా సూచించారు. యమ్ ఎల్ హెచ్ పి లు వారికి కేటాయించిన గ్రామాల మెరుగైన వైద్య సేవలు అందించాలని, అలాగే వడదెబ్బ తగలకుండా ఉండే విధంగా తగు సలహాలు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబంది పాల్గొన్నారు....

# స్టేట్ ఓపెన్ టెన్నిస్ లో రన్నర్స్ గా గుంటూరు వాసులు





క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా.... స్టేట్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ లో 60 ప్లస్ కేటగిరిలో గుంటూరుకు చెందిన రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ చుక్కా విల్సన్ బాబు, రిటైర్డ్ పోలీసు డీఎస్పీ పి.విజయసారధి రన్నర్స్ గా విజయం సాధించారు. ఒంగోలు హైదరి ఆఫీసర్స్ క్లబ్ లో ఆదివారం జరిగిన పోటీలలో రాష్ట్ర స్థాయిలో ఎంతో మంది విశ్రాంత ఉన్నతాధికారులు పాల్గొనగా, అందులో చుక్కా విల్సన్ బాబు, విజయసారధి ఫైనల్లో రన్నర్స్ గా మిగిలారు. వీరికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి బహుమతులు అందచేసారు. పోలీసు, జీఎస్టీ శాఖలకు చెందిన పలువురు ఉద్యోగులు ఇరువురికి అభినందనలు తెలిపారు.....

# కార్డెన్ అండ్ సెర్చ్



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఉత్తర్వులు మేరకుపట్టణంలోని ఉప్పుచెరువు ఏరియాలో కందుకూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పు చెరువు ఏరియాలోని ఇళ్ళను తనిఖీ చేసి సరైన పత్రాలను లేని వాహనాలుస్వాధీనపరచుకున్నారు . యువత అందరికీ డ్రగ్స్ గురించి దాని యొక్క దుష్ప్రభావాలను గురించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ ఉపయోగించమబోమని యువత చే ప్రతిజ్ఞ చేయించి తదనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీసి.హెచ్.వి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ డ్రగ్స్ వాడకూడదని దానివలన జీవితాలు నాశనం అవుతాయని ఎవరైనా డ్రగ్స్ వాడినా రవాణా చేసిన అమ్మిన అటువంటి వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలను తీసుకుంటామని అటువంటి వారి గురించి తెలిసిన వారు సమాచారం ఇవ్వాలని వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ షేక్ అన్వర్ భాషా డి.నరేష్ కుమార్ సి.ఐ పట్టణ,ఉలవపాడు, గుడ్లూరు, వలేటివారిపాలెం ,లింగసముద్రం పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు సిబ్బంది , ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో 120 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ని స్వచ్ఛందంగా పంపిణి చేసిన రాజువారాస్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కందుల అనిల్ కుమార్..










క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.... తర్లుపాడు మండలం లోని మీర్జపేట, నాగేళ్ళాముడుపు, తాడివారిపల్లి, మరియు రాజ, దీజ హాస్టల్ నందు సుమారు 120 మంది పదవ తరగతి విద్యార్థుల కు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిల్స్, అరైజర్,చెప్నర్లు , స్కెల్స్, హాల్ టికెట్ పౌచ్లు, మొదలగు పరీక్ష సమగ్రీ ని సొసైటీ ఫర్ ఎన్విరాన్మెంటల్ విలేజ్ ఆక్టివిటీస్ రాజువారా స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఉచితంగా పంపిణి చేసారు.. విద్యార్థులు అందరూ ఒత్తిడి కి గురి కాకుండా, ప్రశాంతగా పరీక్షలు రాసి అందరూ వంద శాతం ఉతీర్ణత సాధించాలని సంస్థ డైరెక్టర్ కందుల అనిల్ కుమార్ ఆకాక్షించారు. కార్యక్రమం లో సంస్థ ప్రతినిధులు కిరణ్ కుమార్, శ్యాం బాబు, అన్ని స్కూల్స్ ఎవీ లు, హాస్టల్ వర్డ్న ఉపాధ్యాలు విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ రాజా బాబును కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,ప్రకాశం కలెక్టర్ రాజాబాబును కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుమర్యాదపూర్వంగా కలిశారు. నియోజకవర్గంలో సమస్యలు, వాటి పరిష్కారాలపై చర్చించారు.

# యుద్ధ ప్రాతిపదికన కల్వర్టు మరమ్మత్తులు పనులు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,కందుకూరు నుంచి చుట్టుగుంట వెళ్లే రోడ్డులో పల్లెవాగుపై పురాతన కల్వర్టు సోమవారం రాత్రి కుంగిపోయింది. 35 సంవత్సరాల క్రితం నిర్మించిన కల్వర్టు పైపులు పగిలిపోయి గుంత ఏర్పడింది. దీంతో కందుకూరు నుంచి చుట్టుగుంట మీదుగా ఉలవపాడుకు రాకపోకలు నిలిచిపోయాయి. స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రాకపోకలను కొనసాగే విధంగా, కల్వర్టుకు ఏర్పడ్డ గుంత పూడ్చాలని మున్సిపల్ కమిషనర్ అనూష ను ఆదేశించారు. దీంతో అధికారులు మట్టితో తాత్కాలికంగా మరమ్మత్తులు చేశారు. కల్వర్టును పూర్తిగా మట్టితో పూడ్చడంతో రాకపోకలు మళ్లీ మొదలయ్యాయి. ఆయన స్పందించిన తీరు పట్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తంచేశారు.

# వీఆర్వో పై ఆగ్రహం ! ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరావు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణంలోని కోవూరు రోడ్డులో స్వర్ణ వార్డు సచివాలయం – 1 ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మున్సిపల్ కమిషనర్ అనూషతో కలిసి సచివాలయానికి వెళ్ళిన ఆయన, మూవ్ మెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సచివాలయం సిబ్బందిపై ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, ఒక్క పని ముందుకు కదలడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వీఆర్వో వెంకట్రావు విధులకు సక్రమంగా రావడం లేదని, ప్రతిరోజు ఉదయాన్నే రిజిస్టర్ లో సంతకం పెట్టి బయటకు వెళ్ళిపోతున్నాడని పలువురు ఆయనకు ఫిర్యాదు చేశారు.

అతని పనితీరు సక్రమంగా లేదన్నారు. ఇటీవల రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే, సరిగా విచారణ చేయకుండానే వాటిని తిరస్కరించాడని చెప్పారు. దీంతో నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమవంశీకు ఫోన్ లో వీఆర్వో వ్యవహారంపై ఫిర్యాదు చేశారు. వీఆర్వోకు మెమో ఇవ్వాలని కోరారు. సచివాలయ సిబ్బంది అందరూ ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, పనులు కోసం వచ్చే వారిని పదేపదే తిప్పుకోకుండా బాధ్యతగా ఉండాలని హెచ్చరించారు. ఆయన వెంట పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, స్థానిక నాయకులు ఉన్నారు.

# సకాలంలో గృహాలను పూర్తి చేయాలి.. జిల్లా హౌసింగ్ హెడ్

## పెరుగు శ్రీనివాస ప్రసాద్




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** కందుకూరు డివిజన్ పరిధిలోని గుడ్లూరు, కందుకూరు, ,లింగసముద్రం,ఉలవపాడు ,వి.వి పాలెం కందుకూరు అర్బన్, మండలముల సహాయక ఇంజినీర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు వర్క్ ఇన్ స్పెక్టర్స్ తో హౌసింగ్ కార్యకలాపాలపై సమీక్షా సమావేశము డివిజన్ కార్యాలయములోమంగళవారం జరిగింది. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ ఉగాది టార్గెట్ ను త్వరగా పూర్తి చేయాలనీ వివరించారు, ఐ హెచ్ హెచ్ ఎల్ పూర్తి అయిన గృహాలకు బాత్ రూమ్ లు నిర్మించాలని చెప్పారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పని దినాలను ఏపీ ఓ లచే సకాలములో చేయించాలని తెలియజేశారు. సహాయక ఇంజనీర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ సహకారముతో గ్రామాలలోని లబ్ధి దారులతో పురోగతి పెంపొందించేందుకు సమీక్షా సమావేశమును ఏర్పాటు చేయాలనీ తదితర సూచనలను జారీ చేశారు. మహాదేవపురం లోని ఎన్టీఆర్ లే అవుట్ ను సందర్శించారు. అక్కడ నిర్మాణంలో ఉన్న గృహములను,.పూర్తి అయిన గృహముల నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు . లేఔట్ లో ఉన్న లబ్ధి దారులతో మాట్లాడి గృహములను త్వరగా పూర్తి చేయాలనీ సూచనలను చేశారు. ఈ సమావేశములో కందుకూరు డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీరు ఎస్ .మాధవరావు , ఉప కార్యనిర్వాహక ఇంజనీరు పి.వి నారాయణ, కందుకూరు మండల సహాయక ఇంజనీరు ఐ సుబ్బారావు, గుడ్లూర ఉలవపాడు మండల సహాయక ఇంజనీరు షేక్ గౌస్ బాషా, లింగసముద్రం, వి.వి పాలెం మండల సహాయక ఇంజనీరు జె. నాగ రాజు, డేటా ఎంట్రీ ఆపరేటర్లువర్క్ ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

# క్షయ రహిత పంచాయతీలు



**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలం లోని పోకూరు,ఓలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సరమునకు గాను ఐదు గ్రామపంచాయతీలు క్షయ రహిత పంచాయతీలుగా ఎంపిక కాబడినవి . ప్రతి 1000 మంది జనాభాలో కనీసం 25 నుండి 45 మందికి కళ్ళే నమూనాలను సేకరించి పరీక్షలు చేయడం జరిగిందని అందులో ఒకరికి పాజిటివ్ లేనందున వాటి ఆధారంగా క్షయ రహిత పంచాయతీలుగా ఎంపిక కాబడినవని వాటి పరిశీలనలో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ శివసిద్ధప్ప ఆధ్వర్యంలోనందలపూరు,.కొండారెడ్డిపాళెం నేకునాశీపురం నూకవరం .అంకభూపాలపురం తదితర గ్రామాలలో టీబి సూపర్వైజర్ల బృందం ఆయా గ్రామాలను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ సూపర్వైజర్ కే.శివాజీ , ఎస్ . టి.ఎస్ కే. శ్రీమన్నారాయణ, హెల్త్ సూపర్వైజర్ , కె.పద్మావతి ఎంఎల్ హెచ్ పి, పంచాయతీ సెక్రటరీ , ఏ.ఎన్.ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్ పీవీ టీకాలను చేయించుకోవాలి! డాక్టర్ రాకేష్ కుమార్





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మండలం లోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భాశయ ముఖద్వారా(సర్వైకల్) క్యాన్సర్ నుంచి రక్షణ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు బాలికలకు హెచ్ పీ వీ టీకాల కార్యక్రమం మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం జరిగింది.. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హెచ్ పీ వీ వ్యాక్సిన్ చాలా సురక్షితమైనది అలాగే ఖరీదైనది కూడా , 14 ఏళ్ల నిండిన బాలికలకు వ్యాక్సిన్ చేయించాలని సూచించారు. ఈ కేంద్రంలో మొత్తం 294 మంది అర్హులైన బాలికలు ఉండగా 150 మందికి సరిపడా హెచ్ పి వి వ్యాక్సిన్ సరఫరా చేశారు .మొదటగా 14 ఏళ్ల నిండిన 9 మంది పిల్లలకు టీకాలను చేసామని తెలియజేశారు. యూవిన్ లో నమోదు చేసి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.నీరజ , హెల్త్ సూపర్వైజర్ యం. శ్రీనివాసరావు , స్టాఫ్ నర్స్ శ్రావణ సంధ్య , ఏఎన్ఎం మంజుల , ముఖ్యఅతిథిగా మాచవరం గ్రామం టిడిపి నాయకులు సూరశీ చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్ఫోర్స్మెంట్ డిటి గా ఎస్. విజయభాస్కర్ నియామకం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,**నియోజకవర్గ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాహశీల్దార్ గా ఎస్. విజయభాస్కర్ నియమించబడ్డారు. ఈయన నియోజకవర్గంలోని పలు తహసిల్దార్ కార్యాలయాలలో గతంలో వివిధ హోదాల్లో పనిచేసి, సముచిత సేవలందించారు.

# హెచ్ పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం!

## -ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**గర్భాశయ క్యాన్సర్ ను నివారించడంలో భాగంగా క్యాన్సర్ కు కారణమయ్యే హెచ్ పీవీవైరస్ వ్యాక్సిన్ ను బాలికలకు చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. పట్టణంలోని కోవూరు రోడ్డులోగల, జనార్ధన కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యాక్సిన్ చేయించుకున్న బాలికలకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రస్తుత జీవన విధానం, ఆహారపు అలవాట్లు కారణంగా క్యాన్సర్ బారిన పడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందన్నారు. చిన్నపిల్లలకు మహమ్మారి సోకుతోందని, ప్రపంచవ్యాప్తంగా దీనిపై ఆందోళన పెరుగుతోందన్నారు. ప్రధానమంత్రి మోడీ క్యాన్సర్ నిర్మూలన కోసం అనేక చర్యలను చేపట్టారని ఆయన తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో 15 సంవత్సరముల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ ను ఉచితంగా చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ అనూష మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన ఆయనకు స్థానిక వైద్య సిబ్బంది, వార్డు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్టెల్లా కారుణ్య, బ్యూలా గ్రేస్, పద్మావతి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, పార్టీ నాయకులు పువ్వాడి కోటయ్య, గడ్డం మాలకొండయ్య, కూనం నరేంద్ర, తూమాటి బ్రహ్మయ్య, గుర్రం మధు, ముచ్చు వేణు, పొడపాటి మాధవ, పువ్వాడి మురళి, యర్రా మునలయ్య, ముప్పవరపు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు, గుమ్మా శివ, మురారిశెట్టి సుధీర్, షేక్ కాలేషా ధనేకుల ప్రసాదు, ముచ్చు రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీలకు విందు కార్యక్రమం




**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ సభ్యులకు ఏర్పాటు చేసిన అల్పాహార విందు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , సహచర పార్లమెంట్ సభ్యులు, పాల్గొన్నారు.

# 20 కేజీల గంజాయి అక్రమ తరలింపు.. నలుగురి అరెస్ట్





**తిరుపతి, మార్చి 10:** తిరుపతిలో భారీగా గంజాయి పట్టుబడింది. కృష్ణా జిల్లా నుంచి నగరి నియోజకవర్గంలోని ఓజికుప్పంకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో వడమాలపేట పోలీసులు తనిఖీలు నిర్వహించి దాదాపు 20 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కృష్ణా జిల్లాకు చెందిన కృష్ణారావు, భవాని.. నగరిలోని ఓజికుప్పం ప్రాంతానికి చెందిన శాంసన్, ఊర్విల్ ఉన్నారు. పోలీసులు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవలి కాలంలో తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో తరచుగా గంజాయి పట్టుబడటం కలకలం రేపుతోంది. మదనపల్లి ప్రాంతంలో 179 కేజీలు పట్టుబడగా.. మరికొన్ని ప్రాంతాల్లో చిన్న, పెద్ద మొత్తాల్లో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# భక్తురాలి నగల చోరీ.. నిందితురాలి అరెస్ట్



**విజయవాడ, మార్చి10:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌కు చెందిన కాకర్ల సుష్మ కుటుంబ సభ్యులు విజయవాడలో జరిగిన కుంభాభిషేకం సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు(ఐవజశీవవం) భారీగా తరలి వచ్చారు. అయితే, సుష్మ క్యూలైన్లో నిలబడి అమ్మవారిని దర్శించుకుంటున్న సమయంలో ఓ మహిళ ఆమెను ఏమార్చి హ్యాండ్ బ్యాగ్‌లో ప్లాస్టిక్ బాక్స్‌లో ఉన్న 125 గ్రాములు బంగారు ఆభరణాలను చోరీ చేసి అక్కడ నుంచి ఉడాయించింది. దర్శనం తర్వాత సదరు భక్తురాలు నగలు చోరీ అయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విజయవాడ వన్ టౌన్ పోలీసులు ఆలయంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. టెక్నాలజీ సాయంతో నిందితురాలు కోవెలకొండ నీరజను గుర్తించినట్లు ఏడీసీపీ గుణ్ణం రామకృష్ణ తెలిపారు. విశాఖపట్నం జిల్లా మధురవాడకు చెందిన ఆమె ఆచూకీ నాట్ గ్రిడ్ యాప్ ద్వారా తెలుసుకున్నామన్నారు. నీరజను అరెస్టు చేసి, 18 లక్షలు విలువచేసే 125 గ్రాములు బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

క్రైం కౌంటర్ క్రిష్ణా






**క్రైమ్ కౌంటర్ న్యూస్...**ఈరోజు తాడేపల్లి లోని ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ కె. వి. ఎన్. చక్రధర్ బాబు ఐ.ఏ.ఎస్. ,ని కలిసిఆంధ్రప్రదేశ్ లో అర్హులైన దివ్యాంగులకు బ్యాక్లాగ్ పోస్టుల నోటిఫికేషన్ రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ప్రభుత్వం +వా.ఎం.అశీ. 15 విడుదల చేసి తేదీ.31/03/2026 న నోటిఫికేషన్ కి ఆఖరు గడువుగా ప్రకటించారు. ఎంతోమంది సదరం స్లాట్ ల కొరకు ఎదురుచూస్తూ ఉన్నారు. సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ చేసుకొని సదరం సర్టిఫికెట్ లు రాక నెలలో తరబడి ఎదురుచూస్తున్నారు. వెంటనే సదరం స్లాట్ లను ఆన్ లైన్ లో విడుదల చేయాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా

వివరాలలోకి వెళితే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుదీర్ఘకాలం వేచి చూస్తున్నా అర్హులైన దివ్యాంగులకు తేదీ.14/11/2025 న +వా.ఎం.అశీ. 15 విడుదల చేసి తేదీ.31/03/2026 న నోటిఫికేషన్, విడుదల చేయటానికి గడువుగా నిర్ణయించింది అయితే ఎంతోమంది దివ్యాంగులు సదరం స్లాట్ బుకింగ్ కొరకు ఎదురు చూస్తున్నారు. గతంలో ప్రతి నెల సదరం స్లాట్ బుకింగ్ జరిగేది కానీ ప్రస్తుతం మూడు నెలలకు ఒకసారి ఆన్లైన్ విధానం మార్చడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు విడుదల చేయటానికి గడువు తక్కువగా ఉండటంతో దివ్యాంగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమరు వెంటనే అర్హులైన దివ్యాంగులకు సదరం స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది.

అలాగే ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సదరం సర్టిఫికెట్ ల కోసం రీ వెరిఫికేషన్ జరుపుకున్న దివ్యాంగులకు వెంటనే సదరం సర్టిఫికెట్లను జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత విషయాలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు కూడా ఇవ్వటం జరిగింది...

# ఎస్ఐఆర్ ప్రక్రియలో న్యాయాధికారులను అనుమానిస్తే సహించేది లేదు: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమబెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియలో న్యాయాధికారులను అనుమానించడంపై సుప్రీంకోర్టు మంగళవారంనాడు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. న్యాయవ్యవస్థపై అనుమానాలు వద్దని, న్యాయాధికారులు ఓవర్ టైం పనిచేసి ఓటర్ల జాబితాను పరిశీలిస్తుంటే వారిపై అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. జ్యుడిషియల్ అధికారులను కోర్టు నియమించడంపై ప్రశ్నలు లేవనెత్తుతూ దాఖలైన తాజా పిటిషన్లపై విచారణ సందర్భంగా సీజేఐ మండిపడ్డారు. 'న్యాయాధికారులను ప్రశ్నించే సాహసం చేయవద్దు. ఇంతకంటే వాళ్ల నుంచి ఎలాంటి త్యాగాలు మీరు కోరుకుంటున్నారు? తొలగించిన ఓటర్లకు సంబంధించిన కేసులను పరిశీలించేందుకు న్యాయాధికారులు ఓవర్ టైమ్ పనిచేస్తున్నారు. వారిని అనుమానించే చర్యలను సహించేది లేదు' అని అన్నారు.



ఓటర్ల జాబితా నుంచి తమను తొలగించారంటూ వస్తున్న అభ్యర్థనలను పరిశీలిస్తున్న న్యాయాధికారులకు తగిన లాజిస్టిక్ సపోర్ట్ అందించాలని ఎన్నికల కమిషన్, మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఓటర్లను భారీగా తొలగిస్తున్నారనే ఆరోపణలపై బెంగాల్ ప్రభుత్వం, ఈసీ మధ్య జరుగుతున్న పోరును చూస్తే ఇరువర్గాల మధ్య విశ్వాస లోటు ఉందనిపిస్తోందని కూడా కోర్టు అభిప్రాయపడింది. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులతో అప్పిలేట్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు తాజా ఆదేశాల్లో పేర్కొంది. జ్యుడిషియల్ అధికారులు నిరాకరించిన ఓటర్లు ఈ ట్రిబ్యునల్స్‌కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపింది. ట్రిబ్యునల్స్‌కు సేవలందించేందుకు అంగీకరించిన మాజీ ప్రధాన న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులకు గౌరవ వేతనాన్ని నిర్ణయించాలని కోల్‌కతా హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను సుప్రీంకోర్టు కోరింది. ఎన్నికల కమిషన్‌తో సంప్రదించి గౌరవ వేతానాన్ని నిర్ధారించాలని, ఈసీ దానిని చెల్లిస్తుందని తెలిపింది.

# గుడ్ న్యూస్.. 13న రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు.



**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. ఈ నెల 13న రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతులఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కానున్నాయి. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం–కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ప్రతి ఏటా మూడు దఫాలుగా రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ ఏడాది మొత్తం రూ.19వేల కోట్ల నిధులు విడుదల చేయనున్నారు. గత ఏడాది నవంబర్ 19వ తేదీన 21వ విడత పీఎం–కిసాన్ నిధులు విడుదల చేశారు. ఈ పథకం ద్వారా దేశంలో పదకొండు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటి వరకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్లకు పైగా అన్నదాతలకు ఈ నిధులు అందించబడ్డాయి. కాగా, ఏపీ ప్రభుత్వం ఇదే సమయంలో పీఎం–కిసాన్‌తో కలిపి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.

# అర్హులైన ఏ ఒక్క ఓటరునూ తొలగించం: సీఈసీ జ్ఞానేశ్ కుమార్

**కోల్‌కతా:** ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ ప్రక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యాంగం ప్రకారమే ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు.




నల్లజెండాలతో నిరసనలు కాగా, ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చిన సీఈసీకి మంగళవారంనాడు కూడా నిరసనల సెగ తప్పలేదు. మంగళవారం ఉదయం దక్షిణేశ్వర్ కాళి ఆలయాన్ని సందర్శించేందుకు ఆయన వచ్చినప్పుడు కొందరు నల్లజెండాలతో నిరసన తెలుపుతూ 'గో బ్యాక్' నినాదాలు చేశారు. ఆదివారం రాత్రి సీఈసీ రాక సందర్భంగా నేతాజి సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం బయట కూడా ఇలాంటి నిరసన ప్రదర్శనలు చేటుచేసుకున్నాయి. ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం విడుదల చేసిన ఓటర్ల తుదిజాబితా నుంచి పక్షపాత ధోరణితో పెద్దఎత్తున పేర్లు తొలగించారని నిరసన ప్రదర్శకులు ఆరోపిస్తున్నారు.

# నాసిరకం భోజనంపై పోలీసులకు విద్యార్థుల ఫిర్యాదు

**మైలవరం, మార్చి10:** నేటి బాలలే రేపటి పౌరులు. అలాంటి బాలలకు పాఠశాలలో వంట ఏజెన్సీ సంస్థ నాసిరకం భోజనం వడ్డించింది. దీంతో ఆగ్రహించిన బాలలు.. ఆ భోజనాన్ని డస్ట్ బిన్‌లో పడేశారు. అనంతరం వంట ఏజెన్సీ నిర్వాహకులపై పోలీసులకు బాలలు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని దేవుని చెరువులో మంగళవారం చోటు చేసుకుంది. విచారణలో భాగంగా వంట ఏజెన్సీ వండిన ఆహారాన్ని పోలీసులు పరిశీలించారు. ఇదే అంశంపై విద్య శాఖ అధికారులకు సైతం ఫిర్యాదు అందడంతో.. వారు సైతం రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. మరో వైపు పాఠశాలలో విద్యార్థులకు వడ్డించిన భోజనానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో వంట ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు స్థానికులు, నెటిజన్లు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు.

# టెక్నికల్ ఏఈ గా పువ్వాడి శ్రీనివాసరావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం టెక్నిక్ ఏఈ గా పువ్వాడి శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలను మంగళవారం చేపట్టారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకెను అందజేశారు.

# కుల బహిష్కరణకు దారి తీసే చర్యల కు పరిష్కారం...

## మండల తాసిల్దార్ చిరంజీవి...



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా....** మార్కాపురం మండలం మిట్టమీది పల్లె లో నివసిస్తున్న ఎరుకల సామాజిక వర్గానికి చెందిన వారు వారి కులవృత్తి అయిన పందులు, ఇతరత్రా కార్యక్రమాలను చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారి జీవనవృత్తికి ఆటంకం కలిగిస్తూ గ్రామములో ఉన్న ఇతర ఆధిపత్య పెద్దలు తమ గ్రామంలోనికి గాని నిత్యవసరాల కొనుగోలుకు కానీ గ్రామంలోని వారు వారికి ఎవరు సహకరించకూడదని సహకరించినట్లయితే జరిమానా విధించబడుతుందని గ్రామంలోని గుడిలో ప్రకటన చేశారని, సోమవారం గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదు మేరకు.. తాసిల్దార్ చిరంజీవి మరియు సిఐ సుబ్బారావు, గ్రామీణ ఎస్సై వేమనలు గ్రామానికి వెళ్లి ఇరు కుల పెద్దలతో మాట్లాడి, హెచ్చరికలు చేసి, సమస్యను పరిష్కరించడం అయినదని, తాసిల్దార్ చిరంజీవి ప్రకటనలో తెలిపారు...

# ఇన్చార్జి ఆర్టీవో గా చంద్ర రాంబాబు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** మార్కాపురం నూతన జిల్లాకు ఇంచార్జి ప్రాంతీయ రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) గా చంద్ర రాంబాబు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ అధికారి ఉత్తర్వులను జారీ చేశారు. ఈయన గతంలో ఇక్కడ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పనిచేశారు.

ఆ సమయంలో సమర్థవంతమైన అధికారిగా ఈ ప్రాంతంలో పేరు సంపాదించుకున్నారు. అలాగే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా కె ఎల్ రావు నియమితులయ్యారు....

# గొర్రెలకు మేతగా టమోటా పంట

**గుర్రంకొండ(అన్నమయ్య):** పడమటి మండలాల్లో అన్నదాతలు టమోటా పంట సాగుపై మక్కువ చూపుతారు. ఈ క్రమంలో టమోటా పంటను వేలాది ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుతం పంట దిగుబడి అధికంగా ఉంది. బయట రాష్ట్రాల్లో కూడా టమోటా దిగుబడి అధికంగా ఉండడంతో ఆ వ్యాపారులు ఇటు రావడం లేదు. ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డుకు వచ్చే టమోటాలను కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందుకు రాకపోడంతో ధరలు పతనం కావడానికి మరో కారణంగా తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో టమోటా ధర రూ.4 నుంచి రూ.8 వరకు ఉంది. ఈ లెక్క 25 కిలోల టమోటా క్రేట్ ధర రూ.100 నుంచి 200ల గరిష్ట ధర పలుకుతోంది. టమోటా ధరలు పతనం కావడంతో అన్నదాతలు తల్లడిల్లిపోతున్నారు. తోటలో కాయలను కోస్తే కూలీల సొమ్ము గిట్టుబాటు కాకపోవడంతో కొంత మంది రైతులు వదిలేస్తే మరికొంత మంది పశువులు, గొర్రెలకు మేతగా వదిలేశారు. ఈ పంటలోనైనా లాభాలు గడించాలని ఆశించిన రైతన్నకు నిరాశే మిగిలింది.

క్రైం కౌంటర్ సినిమా

బుధవారం 11 మార్చి 2026



## షాకింగ్ విషయం చెప్పిన అనుష్క

అనుష్క శెట్టి టాలీవుడ్ లో టాప్ హీరోగా కొన్నేళ్లు రాణించింది ఈ అమ్మడు.. అప్పట్లో ఎక్కడ చూసిన అనుష్క పేరే వినిపించేది. ఏ స్టార్ హీరో సినిమా చూసిన అనుష్కనే హీరోయిన్ గా ఉండేది. అంతలా క్రేజ్ సొంతం చేసుకుంది. బాహుబలి సినిమా తర్వాత ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుత అనుష్క అచి తూచి సినిమాలను ఎంపిక చేసుకుంది. నటనకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుని.. అద్భుతమైన నటనతో మెప్పించింది. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు దొరికితే చిన్న హీరోలతో సైతం నటించేందుకు రెడీ అయ్యింది. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా లెవల్లో క్రేజ్ సంపాదించుకున్న అనుష్క ఆ తర్వాత కొన్నాళ్లు బ్రేక్ తీసుకుంది. ఇప్పుడిప్పుడే తిరిగి సినిమాల్లో యాక్టివ్ అయ్యింది. మొన్నామధ్య యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి సరసన మిస్ శెట్టి మిసెస్ పోలిశెట్టి సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించింది.

ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆతర్వాత రీసెంట్ గా ఘాటి అనే సినిమా చేసింది. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఇక ఇప్పుడు అనుష్క కల్కి 2లో నటించే అవకాశం ఉందని టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా అనుష్క ఓల్డ్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియోలో అనుష్క తన పేరు గురించి ఆసక్తికర విషయం చెప్పింది. తన పేరు స్వీటీ శెట్టి అని.. మొదటి సినిమాలో స్వీటీ శెట్టి అనే ఉందని చెప్పింది.

అయితే సూపర్ సినిమా కోసం పేరు మార్చుకోవాలని అనుకున్నా.. అప్పుడు మా నాన్న గారు, నాగార్జున గారు స్మృతి శెట్టి అనే పేరు పెట్టుకోమన్నారు. కానీ ఆ పేరు నాకు నచ్చలేదు.. ఆ పేరు పలికేటప్పుడు ముక్కు దగ్గరిగా వెళ్తుంది.. దాంతో నాకు నచ్చలేదు.. అనుష్క పేరు కూడా నాకు నచ్చలేదు. కానీ ఎంతమందికి తమ పేరును తామే మార్చుకునే అదృష్టం కలుగుతుంది.. చెప్పండి. ఇక ఫైనల్ గా అనుష్కగా ఫిక్స్ అయ్యాం.. అలా అనుష్క శెట్టి అయ్యింది అని చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.





## అందరూ చేసే తప్పు ఇదే..!

రాగుల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతిఒక్కరూ రాగి జావ తాగాలని సూచిస్తుంటారు ఆరోగ్య నిపుణులు.. వాస్తవానికి రాగి జావ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సంప్రదాయ ఆహారం. దీనిని రోజుకొకసారి తీసుకోవడం వల్ల పొట్టలో చల్లదనం లభించడంతో పాటు ఆరోగ్యపరంగా అనేక లాభాలు చేకూరుతాయి. రాగులలో క్యాల్షియం, ఐరన్, ప్రోటీన్, ఫైబర్, మినరల్స్, అయోడిన్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కొవ్వులు చాలా తక్కువగా ఉండటం, ముఖ్యంగా అసంతృప్త కొవ్వును కలిగి ఉండటం వల్ల ఇది చాలా సులభంగా జీర్ణమైపోతుంది. అంతేకాకుండా.. ఇది ఎముకలను బలోపేతం చేసి, తక్షణ శక్తిని అందిస్తుంది.

రాగి జావ ఆరోగ్య ప్రయోజనాలు:

బరువు నియంత్రణ: రాగుల్లో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఉండటం వల్ల ఇది ఆకలిని తగ్గిస్తుంది. ఫలితంగా, అధిక ఆహారం తీసుకోవడాన్ని నియంత్రించి, బరువును నియంత్రణలో ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి రాగి జావ లేదా సంగటి మంచి ప్రయోజనం అందిస్తుంది.

ఎముకల దృఢత్వం: రాగులలో క్యాల్షియం పుష్కలంగా లభిస్తుంది. దీన్ని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి. పిల్లల ఎదుగుదలకు కూడా ఇందులో ఉండే క్యాల్షియం తోడ్పడుతుంది.

రక్తహీనత నివారణ: రాగులలో ఐరన్ మోతాదు ఎక్కువగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు దీనిని తరచూ తీసుకోవడం ద్వారా మంచి ఫలితం పొందవచ్చు.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది: రాగి పిండిలో విటమిన్ సి కూడా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది.

రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ: రాగి జావ వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహగ్రస్తుల్లో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఇది సహాయపడుతుంది.

ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది: రాగి పిండిలో పలు రకాల అమినో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడంలో తోడ్పడతాయి.

జీవక్రియల మెరుగుదల: రాగిలోని పోషకాలు కండరాల ఆరోగ్యానికి, రక్తం తయారవ్వడానికి, జీవక్రియలు సాఫీగా జరగడానికి దోహదపడతాయి..

ఫైబర్ ప్రయోజనాలు: రాగుల్లోని ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీని వల్ల అధికంగా ఆహారం తీసుకోవడం తగ్గి, జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

రాగి జావ ఎలా తయారు చేయాలి.. ఎప్పుడు తీసుకోవాలి..?

రాగి జావను సులభంగా తయారు చేసుకోవచ్చు.. ముందుగా నీటిలో కొంచెం (2–3 స్పూన్ల పిండిని కలుపుకోవాలి.. ముద్దలు కాకుండా చూడాలి.. అలాగే.. రెండు, మూడు గ్లాసుల నీటిని వేడి చేసి.. దానిలో ఈ రాగి పిండి వేస్తూ కలుపుకోవాలి.. సరిపడినంత ఉప్పు వేసుకుంటే సరిపోతుంది.

అయితే.. రాగి జావను ఉదయం పూట ఖాళీ కడుపుతో తీసుకోవడం అత్యంత ఆరోగ్యకరం.. టిఫిన్ గా కూడా తీసుకోవచ్చు లేదా.. టిఫిన్ కంటే ముందు కూడా రాగి జావ తాగొచ్చు.. అంతేకాకుండా.. రాత్రి నిద్రకు ముందు కూడా దీనిని తీసుకోవచ్చు.

కావాలంటే.. రాగి జావలో మజ్జిగ, పెరుగు కూడా కలుపుకుని తీసుకోవచ్చు.. దీనికి తోడు కొంచెం పచ్చి మిర్చి, ఉల్లి తురుము జోడించుకుంటే.. రుచి పెరుగుతుంది.. ఇలా తీసుకోవడం వల్ల ఎండలో వేడి చేయకుండా శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.



## వీరికి అమృతంతో సమానం

టమాటోలు కేవలం వంటకు రుచిని మాత్రమే కాదు, అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. రోజువారీ ఆహారంలో టమాటాలను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. టమాటోలో ఉండే పోషకాలు శరీరానికి చాలా ముఖ్యమైనవి. టమాటోలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటిచూపును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. క్రమం తప్పకుండా టమాటో తినడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. టమాటోలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు తోడ్పడుతుంది.రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా టమాటోలు సహాయపడతాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవాలనుకునే వారికి ప్రయోజనకరం. టమాటోలోని యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించి, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడతాయి. పొటాషియంతో నిండిన టమాటోలు రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. తద్వారా గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. విటమిన్ ఏ, సి, కొల్లాజెన్ సమృద్ధిగా ఉండటం వల్ల టమాటాలు చర్మ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి వృద్ధాప్య సంకేతాలను తగ్గించి, చర్మాన్ని యవ్వనంగా, కాంతివంతంగా ఉంచడంలో తోడ్పడతాయి. టమాటోలను జ్యూస్ రూపంలో లేదా నేరుగా తినడం ద్వారా ఈ ప్రయోజనాలను పొందవచ్చు.

## ఐసీసీ ఆగ్రహం.. అర్ష్‌దీప్ సింగ్ మ్యాచ్ ఫీజులో కోత

టీ20 ప్రపంచకప్ ఫైనల్ వంటి కీలక పోరులో టీమ్ ఇండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ క్రమశిక్షణ తప్పడం చర్చనీయాంశంగా మారింది. మైదానంలో ఆటగాళ్లు సంయమనం పాటించాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) పదే పదే హెచ్చరిస్తున్నప్పటికీ, అర్ష్‌దీప్ ప్రవర్తన నిబంధనలకు విరుద్ధంగా ఉందని అధికారులు గుర్తించారు. దీనిపై విచారణ జరిపిన ఐసీసీ మ్యాచ్ రిఫరీ, సదరు ఆటగాడిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ కీలక నిర్ణయం ప్రకటించారు.

న్యూజిలాండ్‌తో జరిగిన హై-వోల్టేజ్ ఫైనల్ మ్యాచ్‌లో ఒకానొక దశలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. క్రీజులో ఉన్న కివీస్ బ్యాటర్ డారిల్ మిచెల్ లక్ష్యంగా అర్ష్‌దీప్ సింగ్ బంతిని అనుచిత రీతిలో విసరడం వివాదానికి దారితీసింది. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని భావించిన అంపైర్లు వెంటనే ఐసీసీకి ఫిర్యాదు చేశారు. మైదానంలో అనవసరమైన దూకుడు ప్రదర్శించడం వల్ల జట్టు ప్రతిష్టకు భంగం కలిగే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన ఐసీసీ, అర్ష్‌దీప్ సింగ్ మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఐసీసీ నియమావళిలోని లెవల్–1 నిబంధనను ఉల్లంఘించినందుకు గాను ఈ శిక్ష పడింది. కేవలం ఫీజు కోత మాత్రమే కాకుండా, అతని క్రమశిక్షణా రికార్డులో ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతమైతే మరింత కఠినమైన నిషేధాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

అర్ష్‌దీప్ సింగ్ తన తప్పును అంగీకరించడంతో ఎటువంటి అధికారిక విచారణ అవసరం లేకుండానే ఈ వివాదం ముగిసింది. అయితే, కీలకమైన టోర్నీలలో భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం ఎంత ముఖ్యమో ఈ సంఘటన మరోసారి నిరూపించింది. యువ ఆటగాళ్లు మైదానంలో దూకుడుగా ఉండటంలో తప్పు లేదు కానీ, అది ఐసీసీ నిర్దేశించిన హద్దుల లోపల ఉండాలని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు.




## టీమ్ ఇండియాపై కాసుల వర్షం.. ప్రపంచ విజేతలకు బీసీసీఐ రూ. 131 కోట్ల భారీ నజరానా

టీ20 ప్రపంచకప్‌లో అజేయంగా నిలిచి విశ్వవిజేతగా అవతరించిన టీమ్ ఇండియాపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) ప్రశంసల జల్లు కురిపించింది. దశాబ్ద కాలానికి పైగా ఊరిస్తున్న ఐసీసీ ట్రోఫీ కరువును తీర్చిన రోహిత్ సేనకు కళ్ళు చెదిరే బహుమతిని ప్రకటించింది. ఏకంగా రూ. 131 కోట్ల భారీ నగదు రివార్డును జట్టుకు అందజేయనున్నట్లు బీసీసీఐ స్పష్టం చేసింది. ఈ భారీ మొత్తం భారత క్రికెట్ చరిత్రలోనే అత్యున్నత పురస్కారాలలో ఒకటిగా నిలిచిపోనుంది.

ఈ భారీ రివార్డు కేవలం మైదానంలో ఆడిన ఆటగాళ్లకు మాత్రమే పరిమితం కాకుండా, తెరవెనుక కష్టపడిన వారందరికీ వర్తించనుంది. ప్రధాన కోచ్, సహాయక సిబ్బందితో పాటు కోచింగ్ బృందంలోని ప్రతి సభ్యుడికి ఈ మొత్తంలో భాగం దక్కనుంది. జట్టు సాధించిన ఈ అసాధారణ విజయానికి వారి వ్యూహాలు, నిరంతర కృషి ఎంతో తోడ్పడ్డాయని బోర్డు గుర్తించింది. అందుకే అందరినీ సమానంగా గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

వరుసగా రెండుసార్లు ఫైనల్స్ చేరడమే కాకుండా, ఓవరాల్‌గా మూడోసారి పొట్టి ఫార్మాట్‌లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన ఘనతను భారత జట్టు సొంతం చేసుకుంది. ఈ అద్భుత ప్రయాణాన్ని విశ్లేషిస్తూ బీసీసీఐ ఉన్నతాధికారులు ఆటగాళ్లను అభినందించారు. ప్రపంచ వేదికపై భారత్ తన ఆధిపత్యాన్ని చాటుతూ పతకాన్ని ముద్దాడటం దేశం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ గెలుపు భారత క్రికెట్‌కు కొత్త ఊపిరి పోసిందని బోర్డు ప్రశంసించింది.

ప్రపంచకప్ పొడవునా టీమ్ ఇండియా కనబరిచిన పోరాట పటిమను ప్రతి ఒక్కరూ కొనియాడుతున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో సైతం వెనకడుగు వేయకుండా ప్రత్యర్థులను చిత్తు చేసిన తీరు అద్భుతమని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీసీసీఐ ప్రకటించిన ఈ రూ. 131 కోట్ల ప్రోత్సాహం భవిష్యత్తులో యువ క్రికెటర్లను మరింతగా ఉత్తేజపరుస్తుందని ఆశిస్తున్నారు. మొత్తానికి టీమ్ ఇండియా విజయం అటు మైదానంలోనూ, ఇటు ఆర్థికంగానూ దేశానికి పెద్ద పండుగను తీసుకొచ్చింది.




Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In